# "కలవరమాయె"

శ్రీమతి లక్ష్మీ రంగరాజన్



గంట ఏడు కొట్టగానే టెన్షన్ ఎక్కువయి బి.పి. పెరిగినట్లు అయ్యింది సుధకి. ఇంకో గంటలో ఈ పిల్లల్ని రెడీ చేసి పంపాలి. ఆయనకి ఆఫీసుకి అన్నీ సర్దిపెట్టాలి. బాబు, పాప, చిన్న పనికి కూడా సాయం చేయనే చేయరు. పాప టెన్త్, బాబు ఎనిమిదో క్లాసు. అంత చిన్నవాళ్ళేం కారు. అదేంటో ఒక్క పనీ స్వయంగా చేసుకోరు. యూనిఫారం దగ్గర్నుంచి, పెన్సిల్ బాక్స్‌దాక అన్ని సర్దిపెడితేతప్ప బయలుదేరరు. పైగా, "అమ్మా! నా బెల్ట్ కనపడదేం, సాక్స్ ఎక్కడ పెట్టావు, బాడ్జ్ ఎక్కడ పెట్టావు?" అని ఒకటే అరుపులు, గోల. ఈ పిల్లలతో అరిచి, అరిచి బి.పి. షుగర్, హార్ట్ ఎటాక్ రాక తప్పదు మరి. కాస్త లేటుగా వెళ్ళినా అబ్సెంట్ మార్కు వేసేస్తారు స్కూలులో. ఆటోవాడ్ని కాస్త ముందుగా రారా అంటే, వాడూ తన వంతు ఏడిపిస్తున్నాడు. ఉదయం అయిదు గంటలకి లేచినా తెమలదే, పిల్లల్ని సుప్రభాతం పాడి లేపేసరికి, ప్రాణం పోతోంది. లేవడం ఏడు గంటలకి. ఆపై ఉరుకులు, పరుగులు. టైమ్ టేబుల్ దగ్గర్నుంచి ముందుగానే చూసి అన్నీ సర్దిపెట్టినా, ఏదో ఒకటి మరిచిపోయి, ఉదయాన్న కనపడలేదని ప్రాణం తీస్తారు. ఒక్కదాన్ని అన్నివైపులా చూసుకుని చేయాలంటే కష్టంగా ఉంది. ఆయన పిల్లలకంటే ఘోరం.

అందరూ అందరే. తనొక్కతే అన్నీ చూసుకోవాలి. ఒక్కసారి కోపంగా "నేను ఛస్తేగాని, మీకు నా విలువ తెలిసిరాదు. ఆ రోజు త్వరలోనే రావాలి," అని అంటే, ఆయన "ఎందుకలా పెద్ద పెద్ద మాటలు మాట్లాడతావు. ఎవరి కర్మకి ఎవరు బాధ్యులు. మా తల రాతలు అలా ఉంటే తప్పదు మాకు" అని అంటున్నప్పుడు, 'ఛీ ఏం మనుషులు. కాస్త కూడా కనికరం లేదా వీళ్ళకి. పిల్లలూ అంతే, నాన్న రాగానే వాళ్ళకన్నీ చేసి పెట్టాలిగాని, నేను మాత్రం ఎవరికీ వద్దు" అని బాధ పడేది చాలా సార్లు సుధ.

తొమ్మిది గంటలకల్లా అందరూ వెళ్ళిపోతారు. ఇంట్లో తను మాత్రమే. పిల్లలు విడిచిన బట్టలు, ఆయన బట్టలు అన్నీ తడిపి, ఇల్లు ఊడ్చి, తుడిచి బట్టలుతికి, మిగతా వంటపని పూర్తిచేసి, ఇల్లు సర్ది వచ్చేసరికి, పదకొండు దాటుతుంది. పనిపిల్లని పెట్టుకోవచ్చు గాని, టైముకి రారు. పైగా కండిషన్లు, ఆదివారాలు రెస్ట్ అంటూ సెలవు తీసుకోడం, ఈ బాధలు భరించలేక, పెట్టుకోనేలేదు. ఆయన తిడుతూనే ఉంటారు. "అంత పని నువ్వే చేయడంవల్ల, నీకు నీరసం, దాంతోపాటు కోపం, ఆ కోపాన్ని మాపై చూపుతున్నావు. వింటేగా, నీ పట్టుదల నీదేగాని, చెప్పినమాట వినవుగా" అంటూ.

టీ.వీ. ముందు కూర్చుని సీరియల్స్ చూస్తూ భోజనం అయిందనిపించి, కాస్త నడుం వాల్చి




**"భారతం"లో దుశ్శాసనుడు ఎందుకు?**

"చీరలు" విప్పడానికి!

✢ ✢ ✢

**"పచ్చి కూరలు" "ఆరోగ్యం" అంటారు దేనికి?**

గ్యాస్ "ఖర్చు" కలిసి వస్తుందని!

✢ ✢ ✢

**"విడాకులు" ఎందుకు?**

విడివిడి ఆకుల్లో తినడానికి!

✢ ✢ ✢

**"ఆంధ్రుడు" పుట్టడానికి ముందుగా ఏం పుట్టాయి?**

"ఆరాటం - ఆర్భాటం"!

✢ ✢ ✢

**"విషాదగీతం" ఎప్పుడు వెలువడుతుంది?**

పర్స్ "ఖాళీ" అయినప్పుడు!

✢ ✢ ✢

**"జ్యోతిష్యశాస్త్రం" దేనికి?**

"ఆశ"తో బ్రతకడానికి!

✢ ✢ ✢

**"మనిషి" తరించేది ఎప్పుడు?**

అంతా హరించిపోయినప్పుడు!

✢ ✢ ✢

**"ధరలు" ఎప్పుడు తగ్గుతాయి?**

సరుకు ఎక్కువై, కొనేవాళ్ళు కరువై అఘోరించినప్పుడు!

✢ ✢ ✢

**"వియ్యం"లో "కయ్యం" ఎందుకొస్తుంది?**

పీకల దాకా మేసినప్పుడు!

✢ ✢ ✢


**పెన్షారు బోర్డు మెంబర్లకు "బహుమతి"గా ఏమివ్వవచ్చు?**


"బంగారపు కత్తెర"! ✱

లేచేసరికి మూడు గంటలు కావస్తుంది. పిల్లలు రావడం, వాళ్ళకి టిఫిన్ ఏర్పాట్లు, ట్యూషన్‌కి పిలుచుకు వెళ్ళడం, ఈ మధ్యలో మార్కెట్ పనులు, చూసుకుని ఇల్లు చేరేసరికి ఆరు గంటలు అవుతుంది. పిల్లలచే హోంవర్కు చేయించడం, వాళ్ళతో స్కూలు విషయాలు, పాఠాలు చర్చించడం, శ్రీవారి రాక, కాస్సేపు ఆ కబుర్లు, ఈ కబుర్లు భోజనాలు ముగిసి, పాపతోపాటు చదవడానికి తోడుగా కూర్చోవడం, పడుకునేసరికి పన్నెండు గంటలు, ఉదయం 5 గంటలకల్లా లేవాలంటే కష్టంగానే ఉంది మరి. ఏంచేసేది, పాపకి పరీక్షలు అయ్యేదాకా తప్పదు మరి. తను ప్రక్కన ఉంటేగాని చదవదు. బొత్తిగా బాధ్యత తెలియని పిల్లలు, ఆడపిల్ల ఈ పుల్ల ఇటు తీసి అటు పెట్టదు. సరికదా, ఎలా నెట్టుకు వస్తుందో ఏమో. పైగా ఆయన గారాబం వల్ల పిల్లలు పాడైపోతున్నారు. తను మరీ అలుసై పోయింది వాళ్ళకి.

"అమ్మా! టైమయ్యింది. ఆటో హారన్ వినపడలేదా అంతా రెడీయేనా" పిల్లలు పిలవగానే, ఆలోచనల్ని పక్కన పెట్టి అంతా రెడీచేసి టేబుల్‌పై పెట్టాను. "అసలు వచ్చే ఏడు మీ ఇద్దర్నీ హాస్టల్‌లో వేస్తేగాని మీకు తెలిసిరాదు. అప్పుడుగాని అమ్మ విలువ తెలిసిరాదు. నిన్నట్నుంచి ఒకటే నడుం నెప్పి. నేనేం మరమనిషినా, మంచాన పడితేగాని బుద్ధిరాదు మీకు. అంతేం ఖర్మ, చస్తేగాని మీకు బుద్ధి రాదు," తిడుతూనే అన్నీ అందించింది సుధ పిల్లలకి.

"పిల్లలు పాపం, ఎందుకలా తిడతావు.. మీ అమ్మ సంగతి తెలుసుగా, రోజు జరిగే భాగోతమే. ఆల్ ద బెస్ట్ వెళ్ళి రండి" అంటూ పిల్లల్ని ఆటోదాకా సాగనంపి వచ్చాడు భర్త శ్రీధర్.



"పిల్లల్ని అలాగే వెనకేసుకు రండి, హఠాత్తుగా ఓ రోజు ఛస్తేగాని, తెలిసి రాదు" సణుక్కొంటూ లోపలికి వెళ్ళింది సుధ. "చాల్లే, ఎప్పుడు ఏం మాట్లాడాలో తెలియదు. పిల్లల ముందు ఎప్పుడూ అలా మాట్లాడకు. పాపం, వాళ్ళ మనసెలా బాధపడుతుంది. నీకు అన్నిట్లోనూ తొందరపాటే. ఆవేశంలో అనడం, బాధపడటం. సరే టిఫిన్ రెడీచేయి," అంటూ శ్రీధర్ అనగానే, ఒక్క క్షణం మనసు చలించింది సుధకి. ఆయన అన్నది నిజమేనా!

* * *

"నాన్నా అమ్మ వంటింట్లో పడిపోయింది. రా, నాన్నా, చూడు" పిల్లలిద్దరూ పడిపోయిన సుధని పట్టుకుంటూ అరవగానే, కంగారు పడుతూ వచ్చి, "సుధా! ఏమైంది, కళ్ళు తెరు," అంటూ పిలిచాడు శ్రీధర్.

ఓ పక్క గుండెని అదిమి పట్టుకుంటూ, 'అమ్మో! నొప్పి నొప్పి' అంటూ ఆపై చెప్పలేక ఏడుస్తున్న సుధని చూడగానే భయపడి, వెంటనే ఆటోలో హాస్పిటల్‌కి తీసుకువెళ్ళాడు.

డాక్టర్ పరీక్ష చేసి, "మాసివ్ హార్ట్ ఎటాక్ ఇంటెన్సివ్ కేర్‌లో పరిశీలనలో ఉంచాలి. టెస్ట్‌లు చేయాలి. ఇప్పుడేం చెప్పలేము. మీరంతా కాస్త బయట ఉండండి," అంటూ సుధని లోపలికి తీసుకు వెళ్ళిపోయారు.

"నాన్నా, అమ్మకేం అయ్యింది? అమ్మ చచ్చిపోతుందా, అమ్మకేమయినా అయితే మేము తట్టుకోలేం నాన్నా. రోజూ మమ్మల్ని చదివించే అమ్మ లేకపోతే నేను చదవలేను నాన్నా. అమ్మ లాగ నాకెవరు నాన్నా అన్నీ చేసి ఇస్తుంది. సో స్వీట్ మమ్మీ. మాకు అమ్మ కావాలి నాన్నా, నాకు ఫస్ట్ రాంక్ రావాలంటే, అమ్మ నాతో ఉండాలి," పిల్లలిద్దరూ మార్చి, మార్చి చెప్పుకుంటూ ఏడవసాగారు.

## జోడీ నై!

చారిత్రాత్మకమైన కథా ఇతివృత్తంతో నిర్మితమవుతున్న 'ది రైజింగ్' సినిమా హీరో అమీర్‌ఖాన్‌కు హీరోయిన్ లేదట. బాలీవుడ్‌కి చెందిన హీరోయిన్ కాకుండా హాలీవుడ్ హీరోయినే అమీర్ పక్కన ఉంటుందని ఆ సినీ యూనిట్ చెబుతోంది. ఇంగ్లాండ్ యువరాజు ప్రిన్స్ చార్లెస్ క్లాప్ కొట్టిన ఈ సినిమా భారీ బడ్జెట్‌తో రూపుదిద్దు కుంటోందట!



పిల్లలయితే పైకి చెప్పి ఏడవగలరు. తానేం చేయగలను, ఎవరితో చెప్పుకోవాలి. సుధ లేకుండా ఒక్క క్షణం కూడా ఉండలేదన్నది ఎలా చెప్పగలడు? పిచ్చిది అరుస్తుందేగాని, మనసులో ఏం ఉండదు. అమ్మ మనసంతా మనమే ఉన్నామురా, పాపంరా అమ్మ. ఆ దేవుడు అమ్మకి అన్యాయం చేయడు, మనమంతా ఆ దేవుడ్ని ప్రార్థించుకుందాము. మంచి అమ్మల్ని దేవుడు కాపాడుతాడు," అని పైకిచెబుతూ పిల్లల్ని ఊరడించాడు శ్రీధర్.

"భగవంతుడా, మాకు అమ్మకావాలి. మా ఆయుష్షు తగ్గించి అమ్మకిచ్చి బతికించు. ఇక మీదట అమ్మకి కోపం వచ్చేలా నడుచుకోము సరేనా" అంటూ పిల్లలు, ఎవరికివారు మనసులో ఏడుస్తూ ప్రార్థించుకోసాగారు.

* * *

"నో, నో, నేను చచ్చిపోకూడదు. నా పిల్లల్ని, ఆయన్ని వదిలిపోను," నిద్రలో ఉలిక్కిపడి లేచి అరవసాగింది సుధ. "అమ్మా ఏమైంది. నువ్వు ఆదమరిచి నిద్రపోయావు. లేపవద్దని నాన్న చెప్పారు. అందుకే ఇటువైపే రాలేదు. ఏమైందమ్మా? ఏమైనా పీడకల వచ్చిందా?"

"అమ్మా, నీకో సర్‌ప్రయిజ్, ఏంటో తెలుసా? మేము నాన్న కలిసి, వేడివేడిగా వెజిటబుల్ బ్రెడ్ ఉప్మా, కొబ్బరి చట్నీ, చేసి హాట్‌పాక్‌లో పెట్టాము. ఎంత బాగా చేశామో తెలుసా! నువ్వు లేవగానే అందరం కలిసితిందామని వెయిట్ చేస్తున్నాము".

"అమ్మా నేనే వెళ్ళి బ్రెడ్, కావలసినవి కొనుక్కువచ్చాను తెలుసా," అన్నాడు బాబు.


"నేనే కూరలన్నీ తరిగిచ్చాను నాన్నకి. కొబ్బరి తురిమి ఇచ్చాను తెలుసా, మిక్సీలో రుబ్బింది కూడా నేనే," గర్వంగా అంది పాప.

"అంట్లన్నీ కూడా తోమేశాము. నువ్వు ఆరేసిన బట్టలన్నీ తీసి, చక్కగా మడతపెట్టి, ఎంచక్కా అలమారాలో సర్దేశాం కూడా. నాన్న సూపర్ టీ కలిపారు, రామ్మా"

వేడినీళ్ళు కూడ పెట్టుకోని ఆయన, ఇంత పని చేశారా, పైగా పిల్లలు కూడా సహాయం చేశారు. బాధ్యత తెలియని పిల్లలని అనుకుంది పొరపాటే సుమా. అయినా అదేంటి, ఒంటిగంట నుంచి అయిదింటిదాకా ఇలా మొద్దు నిద్రపోయాను, ఛీ పాడు, పగటి కలలు నిజం కావు అంటారు. కలకి, ఇలకి ఎంత తేడా. ఒక్క క్షణం ఆ కలని తలచుకుంటే, భయంకరంగా ఉంది. నిద్రలో కలవరం లేపిన ఆ కల, వాస్తవంలో వరంగా మారింది. ఇకమీదట ఎప్పుడూ తన నోట పాడు మాటలు రాకూడదు భగవంతుడా, నాకు బుద్ధి వచ్చింది. ఆయనకోసం, పిల్లలకోసం, నేను ఉండాలి.

"అమ్మా లేమ్మా, త్వరగా రా. టిఫిన్ తిని, అంతా కలిసి టీ.వీ.లో సినిమా చూద్దాం" అంటూ పిల్లలిద్దరూ చెరోపక్కా చేయిపట్టి లాగుతూ లేపగానే "ఆ యముడు కూడా నాదరికి రావడానికి భయపడి పోగలడు సుమా" అని గర్వంగా అనుకుంటూ, పిల్లలిద్దర్నీ హత్తుకుంటూ, ముద్దులెడుతూ, "థ్యాంక్స్ మైడియర్ చిల్డ్రన్, నాన్నగారేరి," అంటూ వాళ్ళతోపాటు లేచింది సుధ.

ఈ దృశ్యం చూసిన శ్రీధర్ "నేనూ రానా సుధా" అంటూ అల్లరి పట్టించాడు. మనసు ఉప్పొంగి నిండుగా నవ్వింది సుధ. ❋

ఆటవిడుపు
పిల్లల సచిత్ర మాస పత్రిక
డిసెంబర్ 2003
సంచిక

మార్కెట్‌లో ఉన్నది
చదవండి! చదివించండి!!